Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 144 | శనివారం 1 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50




IRS PUBLICATIONS
irspublications12@gmail.com



## పటేల్ అభిప్రాయాలను గౌరవిస్తే ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ (ఆర్ఎస్ఎస్)ను నిషేధించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రస్తుత శాంతిభద్రతల స్థితికి బిజెపి, ఆర్ఎస్ఎస్‌లే కారణమని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ నిజంగా సర్దార్ వల్లభారు పటేల్ అభిప్రాయాలను, ఆదర్శాలను గౌరవిస్తే.. ఆయన ఆర్ఎస్ఎస్‌ని

మిగతా 2లో..

## ట్రోల్స్‌కి బ్యాట్‌తో సమాధానం



**హైదరాబాద్, సూర్యవాస్తవం :** ప్రపంచ కప్ లక్ష్యం.. వాళ్లకి అడుగు దూరంలో ఉంది. ఐసిసి మహిళా వన్డే ప్రపంచకప్ కోసం తాజాగా జరిగిన సెమీఫైనల్లో మన క్రికెటర్లు అద్భుత ప్రతిభ చూపి ఫైనల్‌కి దూసుకుపోయారు. ముఖ్యంగా ఈ విజయంలో కీలక భూమిక పోషించిన జెమీమా రొడ్రిగో పేరు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. అయితే మ్యాచ్ ముగిసిన క్షణం.. గ్రౌండ్‌లో జెమీమా తీవ్ర భావోద్వేగానికి గురైంది. జలపాతాల్లా కిందికి రాలుతున్న కన్నీళ్లని తుడుచుకుంటూ ప్రేక్షకులకి అభివాదం చేసింది. సాధారణంగా ఫైనల్ మ్యాచ్ దక్కించుకున్నప్పుడు క్రికెటర్లు అంతలా భావోద్వేగానికి గురవ్వడం ప్రేక్షకులకి కొత్త కాదు. కానీ జెమీమా పరిస్థితి అలా కాదు. ఆమె అంతలా ఏడ్వడానికి కారణం.. తన చుట్టూ ముళ్ల కంపలా చుట్టుముట్టిన ట్రోలింగ్స్. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే జెమీమాని గతంలో అనేకసార్లు చాలా దారుణంగా ట్రోల్ చేశారు. 'మ్యాచ్ ఓడితే నవ్వుతోందని, క్రికెట్ బ్యాట్ కంటే గిటార్‌కే ప్రాధాన్యత ఇస్తుంది కాబట్టి తను క్రికెట్ స్టార్ కాదని, 'గిటార్ స్టార్' అని ట్రోల్ చేశారు. సోషల్ మీడియాలో ఎక్కువగా గడుపుతుందని 'సోషల్ మీడియా క్రికెటర్' అన్నారు. ఇన్ని అవహేళనల మధ్యే జెమీమా తన అభిరుచులతో పాటు తన చిరకాల ఆకాంక్ష అయిన క్రికెట్ కూడా తనకి ఎంతో ఇష్టమని నిరూపించిన ఆట ఇది. అందుకే ఆమె ఇంతలా భావోద్వేగమైంది.

**ఆల్‌రౌండర్..**

ముంబయిలో 2000 సంవత్సరంలో జన్మించిన జెమీమా నాలుగేళ్ల నుండే క్రికెట్ ఆటపై మక్కువ పెంచుకుంది. 2018 టీ 20 మ్యాచ్ ఆమెకి తొలి ఆట. ఆ సంవత్సరమే

మిగతా 2లో..

## భారత్, అమెరికాల మధ్య 10 ఏళ్ల రక్షణ ఒప్పందం



**కౌలాలంపూర్ , సూర్యవాస్తవం:** భారత్, అమెరికాల మధ్య 10ఏళ్ల రక్షణ ఒప్పందం కుదిరింది. ఇరుదేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సంబంధాలకు ఇది ఒక సంకేతంగా రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం పేర్కొన్నారు. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరుగుతున్న సంగతి తెలిసిందే. కౌలాలంపూర్‌లో రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్‌లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రక్షణ ఒప్పందంపై సంతకం చేశారు. 10ఏళ్ల అమెరికా –భారత్ ప్రధాన రక్షణ భాగస్వామ్యం కోసం ముసాయిదాపై సంతకం చేశామని, ఇది ఇప్పటికే బలమైన మా రక్షణ భాగస్వామ్యంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని సమావేశమయ్యాక రాజ్‌నాథ్ సింగ్

మిగతా 2లో..

# తమిళనాడుపై విషం కక్కిన మోడీ

**న్యూఢిల్లీ, సూర్యవాస్తవం:** తమిళనాడుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోమారు విషం కక్కారు. బీహార్‌కు చెందిన వలస కార్మికులపై తమిళనాడులోని అధికార డిఎంకె వేధింపులకు పాల్పడుతోందని ఆయన విద్వేష వ్యాఖ్యలు చేశారు. ఇరు ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చురాజేసేందుకు ప్రయత్నించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మహాగట్‌బంధన్‌కు చెందిన పార్టీలు బీహార్‌కు చెందిన వలస కార్మికులపై వివక్షకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి బీహార్ ప్రజలను తమ రాష్ట్రంలోకి అనుమతించమని బహిరంగంగా ప్రకటించారని మోడీ చెప్పారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నాయకులు కూడా బీహార్ ప్రజలను అవమానించారని అన్నారు. తమిళనాడులోని డిఎంకె కూడా ఇదే చేస్తోందని వ్యాఖ్యానించారు. బీహార్ నుంచి వచ్చిన వలస కార్మికులను డిఎంకె వేధిస్తుందని అంటూ విష బీజాలను నాటడానికి మోడీ ప్రయత్నించారు. బీహారీలను అవమానించి, వేధించిన నాయకులను ఇప్పుడు మహగట్‌బంధన్ తరుపున ప్రచారానికి తీసుకొస్తున్నారని మోడీ అన్నారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె



స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. ప్రజల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టే బదులు, దేశ సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో స్టాలిన్ పోస్టు చేశారు. అలాగే మోడీ ప్రసంగాన్ని కూడా స్టాలిన్ షేర్ చేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రధాని ఆ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. విద్వేషాగ్ని రాజేసి ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని స్టాలిన్ పేర్కొన్నారు. ఎన్నికల కోసం తమిళ ప్రజలపై బిజెపి "దురుద్దేశం" ప్రదర్శిస్తోందని, ఇలాంటి 'చౌకబారు రాజకీయాలు' చేయడం మోడీ

మిగతా 2లో..

**బీహార్ వలస కార్మికులపై డీఎంకే వేధింపులకు పాల్పడుతోందని అభాండాలు**

**తీవ్రంగా ఖండించిన ఎంకె స్టాలిన్**

**శత్రుత్వాన్ని రెచ్చగొట్టే బదులు సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు**

**ప్రధాని వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్, సీపీఎం**

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## బీహారీ- తమిళుల మధ్య శత్రుత్వాన్ని పెంచడం మానుకోండి



**చెన్నై - సూర్య వాస్తవం:** బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ హిందువులు, ముస్లింల మధ్య శత్రుత్వాన్ని పెంచుతున్నారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ మండిపడ్డారు. శత్రుత్వాన్ని పెంచేవిధంగా ప్రకనటలు చేస్తూ మీ పరువు పోగొట్టుకోకండి. దీనికిబదులుగా దేశ సంక్షేమంపై దృష్టి పెట్టండి అని అని మోడీకి స్టాలిన్ హితవు పలికారు . బహుళ సాంస్కృతి, భిన్నత్వంలో

### ❖ మోడీకి స్టాలిన్ హితవు

ఏకత్వం గురించి గర్వించే గొప్ప భారతదేశంలో హిందువులు, ముస్లింల మధ్య శత్రుత్వాన్ని పెంపొందించే చిల్లర రాజకీయ పద్ధతులను ఆపాలని ప్రధానిమంత్రిని, బిజెపి సభ్యులను స్టాలిన్ విజ్ఞప్తి

మిగతా 2లో..

## తమిళనాడుపై విషం కక్కిన మోడీ

(మొదటిపేజీ తరువాయి)

మానుకోవాలన్నారు. ఈ దేశ ప్రజలందరికీ ప్రధానమంత్రిగా గౌరవనీయమైన స్థానంలో ఉన్న మోడీ.. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా తన బాధ్యతకు తగిన గౌరవాన్ని ఇవ్వకపోగా..దిగజార్చుకునేలా వ్యవహరిస్తున్నారని, ఈ విషయాన్ని తరుచూ మరిచిపోతూనేవున్నారని స్టాలిన్ విమర్శించారు. 'బహుళ సంస్కృతులు, భిన్నత్వంలో ఏకత్వం గురించి గర్వించే గొప్ప భారతదేశంలో హిందువులు, ముస్లింల మధ్య శత్రుత్వాన్ని పెంపొందించడం, తమిళులు, బీహార్ ప్రజల మధ్య శత్రుత్వాన్ని సృష్టించే విధంగా ప్రవర్తించడం వంటి చౌకబారు రాజకీయాలను తక్షణమే ఆపాలని, దీనికి బదులుగా దేశ సంక్షేమంపై సారించాలని స్టాలిన్ పునరుద్ఘాటించారు. బీహార్‌లోని మహగట్బంధన్‌కు మద్దతుగా ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. ప్రధానిమంత్రి వ్యాఖ్యలను కాంగ్రెస్, సిపిఎం కూడా తీవ్రంగా ఖండించాయి. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తమిళనాడు ప్రజలపై బిజెపి నాయకులు నిందలు వేయడం సహజంగా మారిందని కాంగ్రెస్ నాయకులు, విరుదునగర్ ఎంపి బి.మాణికం ఠాగూర్ విమర్శించారు. మధురైలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రధాని తన విద్వేష వ్యాఖ్యలకు గాను తమిళనాడు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను విభజించడం అనేది ఆర్‌ఎస్‌ఎస్ డిఎన్ఎలోనే ఉందని, ఓట్ల కోసం బిజెపి నాయకులు ఎంతకైనా తెగిస్తారని విమర్శించారు. మోడీ వ్యాఖ్యలను తమిళనాడు ప్రజలపై విద్వేషపూరిత, అవమానకరమైన వ్యాఖ్యలుగా సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి షణ్ముగం విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'బీహార్‌లో రాజకీయ లబ్ధి కోసమే మోడీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రకటనలో తెలిపారు. 'బిజెపి ప్రభుత్వ వైఫల్యాల నేపథ్యంలో ఓట్లు అడగలేని స్థితిలో ప్రధాని మోడీ ఇలాంటి విద్వేషాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్నిసార్లు ముస్లింలపై, కొన్నిసార్లు క్రైస్తవులపై, ఇప్పుడు తమిళలపై. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయన నిర్వహిస్తున్న ప్రధాని పదవికి తగనిది' అని పేర్కొన్నారు. ప్రధాని మోడీపై ఎన్నికల కమిషన్ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భారత్, అమెరికాల మధ్య 10 ఏళ్ల రక్షణ ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ ఒప్పందం భారత్–అమెరికా రక్షణ సంబంధాలన్నింటిలోనూ విధాన దిశానిర్దేశం చేస్తుందని రక్షణ మంత్రి అన్నారు. ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ మూల స్తంభంగా ఉందని, స్వేచ్ఛాయుతమైన, బహిరంగమైన మరియు నిబంధనల ఆధారిత ఇండో–పసిఫిక్ ప్రాంతాన్ని నిర్ధారించడంలో తమ భాగస్వామ్యం చాలా కీలకమని అన్నారు. ఈ ఒప్పందం రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. ప్రాంతీయ స్థిరత్వం, నిరోధానికి ఒక మూలస్తంభం అని అన్నారు. సమన్వయం, సమాచార భాగస్వామ్యం, సాంకేతిక సహకారాన్ని పెంచుకుంటున్నామని అన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయని అన్నారు.

## పటేల్ అభిప్రాయాలను గౌరవిస్తే ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిషేధించాలని నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. శుక్రవారంయ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇవి నా వ్యక్తిగత అభిప్రాయాలు. ఆర్ఎస్ఎస్‌ని నిషేధించాలని నేను బహిరంగంగా చెబుతున్నాను. వల్లభాయ్ పటేల్ అభిప్రాయాలను ప్రధానమంత్రి గౌరవిస్తే కచ్చితంగా ఇది చేయాలి. దేశంలోని తప్పులకు, శాంతి భద్రతల సమస్యలకు బిజెపి, ఆర్ఎస్ఎస్‌లే కారణం అని ఖర్గే ఆరోపించారు. కాగా, భారత ఉక్కు మహిళ ఇందిరిగాంధీతోపాటు, దేశ ఐక్యతను కాపాడటానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నివిధాలా కృషి చేశారు. సంఘ్ వ్యక్తుల ప్రసంగాలు విషంతో నిండి ఉన్నాయి. గాంధీజీ హత్య తర్వాత వారు స్వీట్లు పంచుకున్నారు. అలాంటి ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం తప్ప వేరే మార్గం లేదని సర్దార్ వల్లభాయ్ పటేల్ న్యాయవాది, భారత రాజ్యాంగ సభ మాజీ సభ్యుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీతోపాటు, గోల్వాల్కర్‌కు కూడా లేఖ రాసిన విషయాన్ని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ సీనియర్ నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్‌నే ఆయన అభిప్రాయాలను పట్టించుకోలేదని మోడీ ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు.

# ట్రోల్స్‌కి బ్యాట్‌తో సమాధానం

(మొదటిపేజీ తరువాయి)

వన్డే క్రికెట్‌లో కూడా ఆడింది. క్రికెట్ ఒక్కటే కాదు, హాకీ, రేసింగ్, గిటార్.. ఇలా అన్నింటిలో ఆమె ఆల్‌రౌండర్. తన తండ్రే ఆమె క్రికెట్ తొలి గురువు. అందుకే 'నా మొదటి హీరో మా నాన్నే' అని ఎప్పుడూ చెబుతుంది. హాకీలో మహారాష్ట్ర నుండి అండర్ 17, అండర్ 19 జట్లకి ప్రాతినిధ్యం వహించింది. బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ కూడా ఆడుతుంది. వంట చేయడం కూడా తనకి ఎంతో ఇష్టం. రేసింగ్‌లకి వెళ్లడం తనకి అలవాటు.

**పుస్తకాలు చదువుతుంది..**

'జీవితం అంటే సాదాసీదాగా బతకడం కాదు' అన్నది జెమీమా పాలసీ. అందుకే 'ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ బతకాలి' అని చెబుతుంది. తీరిక దొరికినప్పుడల్లా ప్రయాణాలు చేస్తుంది. ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టం. 'ప్రకృతిలో గడపడం ఇంకా ఇష్టం' అంటుంది. బీచ్‌లో సూర్యోదయం, సూర్యాస్తమయం చూస్తూ ఎంజాయ్ చేయడం తనకి అలవాటు. పుస్తకాలు ఎక్కువగా చదువుతుంది. ఫ్రెండ్స్‌తో కలిసి సోషల్‌మీడియాలో రీల్స్ చేస్తుంది. కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తుంది. గిటార్‌పై తనకిష్టమైన పాటలని ప్లే చేస్తుంది. పెంపుడు జంతువులంటే వల్లమాలిన ప్రేమ.

**క్రికెట్.. అభిరుచులు వేరు కాదని..**

'రన్ బనానా రన్..' అంటూ ఆమె ఆటతీరుని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తూ సోషల్ మీడియాలో అదే పనిగా కామెంట్లు వచ్చిన ప్రతిసారీ ఆమె ఏడ్చింది. అయితే తన బాధనంతటినీ మనసులోనే అదిమిపెట్టుకుంది. ఎప్పుడూ సరదాగా, నవ్వుతూ, తుళ్లుతూ తన అభిమానులకి ఫేవరేట్ స్టార్‌గా ఉండిపోయింది. క్రికెటర్‌గా ఉండడం, తన అభిరుచులని ఆస్వాదించడం ఎప్పుడూ విరుద్ధం కాదని నిరూపించాలనుకుంది. ఈ మ్యాచ్.. ఆమె పరుగులు చేయగలదు. రీల్స్ చేయగలదు. గిటార్‌పై పాటలు పాడగలదు అని నిరూపించింది. అందుకే అంతలా భావోద్వేగమైంది. ఆ కన్నీళ్ల వెనుక ఉన్న కథ ఇది. ఇది అంత తేలికైనది కాదు.

**ప్రతి అడుగూ శక్తిమంతంగా..**

2017లో భారత మహిళా క్రికెటర్లలో ఝులన్ గోస్వామి, మిథాలీ రాజ్ పేర్లు శిఖరం అంచున ఉన్న రోజులు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన పేర్లు కూడా అప్పటికి ఇంకా బయటికి రాలేదు. ఆ సమయంలో జెమీమా క్రికెట్ ప్రపంచం వైపు చిన్నగా అడుగులు వేస్తోంది. ఆ అడుగులు.. ఇప్పుడు టీమ్‌ని విజయం వైపు దూసుకెళ్లే శక్తిమంతమైనదిగా మారాయి. 2022లో ప్రపంచకప్‌లో ఆమెకి చోటు దక్కలేదు. ఈ ఏడాది మూడు వన్డే మ్యాచ్‌లు ఆడింది.

**తన కోసం పోరాడింది..**

గురువారం జరిగిన మ్యాచ్‌లో జెమీమా బ్యాట్‌తో కొట్టిన ప్రతి స్ట్రోక్‌కి బాల్ మైదానంలో గింగిరాలు కొట్టింది. బహుశా ఆ బంతి తనకెదురైన ప్రతి చేదు అనుభవంలా ఆమె భావించి ఉండొచ్చు. అందుకే అంత శక్తిమంతంగా పోరాడింది. ఈ విజయం తన కోసమే కాదు. తనలా అవమానాలు పడే ప్రతి మహిళా వాటిని ఎలా ఎదుర్కొనాలో చెప్పే పాఠం.. ప్రపంచం ఆమెని రీల్స్ క్వీన్, డ్యాన్స్ క్వీన్, గిటార్ క్వీన్ అని పిలిచింది. ఆ మాటల ధాటికి ఆమెలో ఎంతటి తుపాను ఉందో కొద్దిమందికే తెలుసు. చిరునవ్వుతో ఆమె చేసిన ప్రతి రీల్ వెనుక కన్నీటిని ఆపుకుంటూ ఆటపై తను చూపించిన ప్రేమ ఉంది. ఈ మ్యాచ్‌లో ఆమె పరుగుల కోసమే పోరాడలేదు. తన కోసం పోరాడింది. అందుకే ప్రత్యర్థి ఆటగాడు ప్రపంచ మేటి ఛాంపియన్ అయినా దీటుగా ఎదుర్కొంది. మ్యాచ్ గెలిసిన క్షణం కట్టలు తెంచుకు వచ్చిన కన్నీళ్లు అప్పటి కప్పుడు వచ్చినవి కావు. అవి ఎన్నాళ్ల నుండో తనని పట్టిపీడిస్తున్న అవహేళనలు. ఆ క్షణం ఆమెకి తను కొట్టిన శతకాలు, రికార్డులని గుర్తు చేయదు. అది ఆమె కన్నీళ్లని, గడిపిన నిద్రలేని రాత్రులని గుర్తుచేస్తుంది. జెమీమా సాధించిన ఈ విజయానికి ఇప్పుడు ప్రపంచం ఆమెకి నిరాజనాలు పడుతోంది. అభిమానులే కాదు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, క్రికెటర్లు ఆమె చేసిన పరుగులని అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఇప్పుడు ఎక్కడా జెమీమాపై విసిరిన ట్రోల్స్ కనిపించవు. వినిపించవు. ఎందుకంటే ఆ ట్రోల్స్‌కి ఆమె తన బ్యాట్‌తో సమాధానం చెప్పింది.

### తెలంగాణ రాష్ట్ర మంత్రిగా

# అజహరుద్దీన్ ప్రమాణం

### సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరు




**హైదరాబాద్, సూర్య వాస్తవం:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, లోక్‌సభ మాజీ సభ్యులు మహ్మద్ అజహరుద్దీన్ (62) తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ వేదికగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అజహరుద్దీన్ చేత రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు బమ్మ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అజహరుద్దీన్ కుటుంబ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ స్థానానికి పోటీచేసిన అజహరుద్దీన్ 35.03 శాతం ఓట్లు సాధించినా రెండో స్థానానికి పరిమితమయ్యారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజహరుద్దీన్ రానున్న తొమ్మిది రోజులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా అజాహరుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

## బీహారీ- తమిళుల మధ్య శత్రుత్వాన్ని పెంచడం మానుకోండి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. హిందూ ముస్లింల మధ్యనే కాదు.. తమిళులు– బీహారీల మధ్య కూడా శత్రుత్వాన్ని రెచ్చగొట్టేలా ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. ఇలాంటి విద్వేష రాజకీయాల కంటే.. ముందు దేశ సంక్షేమంపై దృష్టి పెట్టండి అని మోడీకి స్టాలిన్ సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ప్రధాని మోడీ ఛప్రాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని విద్వేష వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, పంజాబ్ వంటి రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కోసం అక్కడికి వలస వెళ్లిన బీహారీలను వేధిస్తున్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై తమినాడు సిఎం స్పందించారు. ఒక తమిళ వ్యక్తిగా నరేంద్ర మోడీని అభ్యర్థించడానికి నాకు బాధగా ఉంది. ఈ దేశంలోని అందరికీ తాను ప్రధానమంత్రి. అలాంటి గౌరవనీయమైన స్థానంలో తానున్న విషయాన్ని మోడీ తరచుగా మరచిపోతున్నారు. ఇలాంటి ప్రకటనల ద్వారా ఆయన తన బాధ్యతకు తగిన గౌరవాన్ని కోల్పోకూడదని అభ్యర్థించడం నాకు బాధగా ఉంది అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. బిజెపి నేతలు ఎక్కడికెళ్లినా.. ఒడిశా– బీహార్ అని చెబుతూ..ఎన్నికల రాజకీయాల కోసం తమిళుల పట్ల ద్వేషాన్ని వ్యక్తం చేయడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రిగా నేను దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని స్టాలిన్ అన్నారు. డిఎంకె ఎంపి కనిమొళి కూడా ప్రధాని మోడీ, బిజెపిపై తీవ్ర విమర్శలు చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో (బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాలు) ఎన్నికలు జరిగినప్పుడల్లా తమిళనాడును, తమిళులను శత్రువులుగా చిత్రీకరించడం, ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడడం బిజెపికి దినచర్యగా మారింది. గతసారి ఒడిశా ఎన్నికల సమయంలోనూ వారు సరిగ్గా ఇదే పని చేశారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా తమను తాము రక్షించుకోవడానికి వలస కార్మికులను ఎలా గాలికొదిలేశారో అందరికీ తెలిసిందే. అప్పట్లో వలస కార్మికుల్ని తమిళనాడు ఎలా కాపాడిందో.. వారికెలా సహాయపడిందో వారికి తెలుసు. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు ఎన్నికల ప్రచారంలో కూడా ప్రధాని ఇలాంటి విద్వేష వ్యాఖ్యలు చేస్తారు అందులో సందేహం లేదు అని ఆమె అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవినుద్దేశించి.. 'బీహార్‌కు చెందిన ఒకే ఒక వ్యక్తి తమిళనాడులో తన రాజకీయాలు చేయలేకపోతున్నారు. అతను రాజ్‌భవన్‌లోనే ఉంటున్నారు' అని ఆమె విమర్శించారు.

# శారద విద్యా సంస్థలకు జాతీయ స్థాయిలో గౌరవం

### టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో విజేత వసుధ

**విజయవాడ, ప్రతినిధి, సూర్య వాస్తవం :** మొగల్రాజపురంలో ఉన్న శారద విద్యా సంస్థలకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. జూనియర్ ఇంటర్ విద్యార్థిని కె. వసుధ "స్టేట్ లెవెల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్" పోటీల్లో అసాధారణ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో గర్వాన్ని కలిగించింది. శారద విద్యా సంస్థల చైర్మన్ డా. వై. రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి, కళాశాల



అడ్వైజర్ ఈ ఎస్ ఆర్. కె. ప్రసాద్, కళాశాల జిఎం జివి రావు ఈ సందర్భంగా వసుధకు అభినందనలు తెలిపారు. విద్యార్థిని వసుధ కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. కఠినమైన పోటీలో వసుధ తన అద్భుత ప్రతిభతో ముందంజ వేసి చాంపియన్‌గా నిలిచింది. ఆమె ప్రదర్శనపై జడ్జిలు ప్రశంసలు కురిపించారు. శారద విద్యా సంస్థలకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీమ్, సిబ్బంది, కోచ్‌లు విద్యార్థిని వసుధ విజయాన్ని గర్వంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ డా. రమేష్ బాబు మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయి. శారద విద్యా సంస్థలు విద్యతోపాటు క్రీడలలోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ముందంజలో ఉంటాయి" అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి మాట్లాడుతూ,



"విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక రంగాల్లో రాణించాలని సంస్థ ప్రత్యేక శిక్షణలు అందిస్తోంది" అని తెలిపారు. విజేత వసుధను గౌరవించిన విద్యా సంస్థ నిర్వాహకులు ఆమెకు ప్రత్యేక పురస్కారం అందజేశారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## సిక్స్ సెవన్ ఇయర్ గురించి తెలుసా

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మీమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్క్రిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు.ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు.ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మీమ్స్‌లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్క్రిల్లా అనే సంగీతకళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మీమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి.మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట. అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ! జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది.స్క్రిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హుక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటినుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా, టీనేజీ యువత 67ను విపరీతంగా ఉపయోగిస్తుండటంతో.. దీన్ని ఎలాఆపాలి అంటూ ఉపాధ్యాయులు నెట్టింట్లో పోస్టులు పెడుతుండటం గమనార్హం. పలువురు స్పందిస్తూ.. టిప్స్ కూడా చెబుతున్నారు.కాగా, 67 నంబర్ మాత్రమే కాకుండా ఆరాఫార్మింగ్, బ్రోలిగార్కి , ట్రాడ్‌వైఫ్, క్లాంకర్ , జెన్ జీ, కిస్‌కామ్, డైనమైట్ ఎమోజీ, ఓవర్‌టూరిజం వంటి పదాలతో పాటు ట్రంప్ ఆడుతున్న టారిఫ్ గేమ్ లోంచి టారిఫ్ కూడా.. 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా పోటీ పడ్డాయి. కానీ 67 నంబర్ ముందు నిలబడలేకపోయాయి. ఈసారి నంబర్.. వచ్చే ఏడాది ఎమోజీలను కూడా వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటిస్తారేమో అని నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు.డిక్షనరీ.కామ్ ప్రకార "67" అనేది ఒక అర్థం లేకపోయినా, అందరికీ అర్థమయ్యే పదం అని పేర్కొంది. ఇది సాధారణంగా బనీ-బనీ, ఏదో మధ్యస్థం వంటి భావాన్ని వ్యక్తం చేస్తుంది. అయితే, దీని అసలు అర్థం అస్పష్టతగా ఉంది. "67" అనేది ఒక నిర్దిష్ట అర్థం లేని, సందర్భానుసారం మారే పదంగా మారింది. మొత్తానికి, ఈ "67" అనేది కేవలం ఒక సంఖ్య కాదు.. అది జనరేషన్ ఆల్ఫా తమదైన రీతిలో ప్రపంచాన్ని ఎలా నిర్వచిస్తుందో తెలిపే భాషా ప్రకటన. ఇది ఒక ట్రెండ్ మాత్రమే కాదు.. డిజిటల్ కమ్యూనికేషన్‌లో కొత్త మలుపు.

### కర్నూలు బస్సు ప్రమాదంలో

## మూడో వాహన ప్రమేయం



**కర్నూలు, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన స్లీపర్ బస్సు ప్రమాదంలో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. మొదట బస్సు వేగంగా వచ్చి బైక్ ని ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందని అనుకున్నారు. ఆ తర్వాత కింద పడిపోయిన బైక్ ని బస్సు ఢీకొని ఈడ్చుకుంటూ వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని నిర్ధారించుకున్నారు. ఇప్పుడు ఆ గ్యాప్ లో ఏం జరిగిందనే విషయాలు హైలైట్ అవుతున్నాయి. బైక్ కింద పడిన తర్వాత స్లీపర్ బస్సు ఆ బైక్ ని ఢీకొనే ముందు 14 వాహనాలు అదే రూట్ లో బైక్ ని దాటుకుని వెళ్లాయని పోలీసులు గుర్తించారు. ఈ 14 వాహనాల్లో ఓ బస్సు కూడా ఉంది. ఆ బస్సు బైక్ ని ఢీకొంది కానీ ప్రమాదం ఏమీ జరగలేదు. ఆ బస్సు ఢీకొనడం వల్ల బైక్ కాస్త పక్కకు జరిగింది. అది కూడా డివైడర్ నుంచి జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. ఆ తర్వాత స్లీపర్ బస్సు ఢీకొని దాన్ని ఈడ్చుకుని వెళ్లడం వల్ల ఘోరం జరిగిపోయింది. 19మంది సజీవ దహనం అయ్యారు. అదే జరగకపోయి ఉంటే..? కర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తర్వాత అలా జరగకపోయి ఉంటే అనే కోణంలో చాలా ప్రశ్నలు, సమాధానాలు వినపడుతున్నాయి. అసలు ఆ బైక్ యాక్సిడెంట్ జరిగి డ్రైవర్ చనిపోకపోయి ఉంటే ఆ రోజు రాత్రి ఆ బైక్ అక్కడ పడి ఉండేది కాదు, అదే లేకపోతే స్లీపర్ బస్సు యధావిధిగా సాఫీగా వెళ్లిపోయేది. సో ప్రమాదం జరిగే ఛాన్సే లేదు. పోనీ బైక్ డివైడర్ ని ఢీకొని పడిపోయింది, డ్రైవర్ శివశంకర్ చనిపోయాడు. అతని స్నేహితుడు శశివశంకర్ శవాన్ని పక్కకు లాగేశాడు కానీ బైక్ ని పక్కకు తీయలేకపోయాడు. ఈలోగా వరుసగా వాహనాలు రావడంతో అతను భయపడి పారిపోయాడని తెలుస్తోంది. ఒకవేళ అతడు బైక్ ని కూడా పక్కకు లాగగలిగి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. అది కూడా తీసేద్దాం. స్లీపర్ బస్సు, బైక్ ని ఢీకొని లాక్కెళ్లే లోపల 14 వాహనాలు అటుగా వెళ్లాయి. అందులో ఏ ఒక్క వాహనం ఆగి చూసినా ఆ బైక్ ని ఎవరో ఒకరు పక్కకు తీసేవారు. అప్పుడు కూడా ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. ఇక చివరిగా ఆ బైక్ ని ఢీకొన్న మరో బస్సు ఈ ప్రమాదానికి అసలు కారణంగా తెలుస్తోంది. ఆ బస్సు ఢీకొనడం వల్లే బైక్ డివైడర్ పక్కనుంచి కాస్త జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. దీంతో స్లీపర్ బస్సు దాన్ని ఢీకొని ఘోర ప్రమాదానికి కారణం అయింది. 19మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఆ మూడో వాహనం.. స్లీపర్ బస్సు ఢీకొనడానికి ముందు ఆ బైక్ ని ఢీకొన్న వాహనం ఇప్పుడు హైలైట్ అవుతోంది. అది ఒక ఓమ్ని బస్సు. ఆ బస్సు నడిపిన డ్రైవర్ గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. బైక్ రోడ్డుకి అడ్డుగా పడి ఉంది, దాన్ని తన బస్సు తాకింది అని తెలిసిన వెంటనే కనీసం ఆ డ్రైవర్ పక్కన బస్సు ఆపి దాని వద్దకు వెళ్లి ఉండాలి, లేదా వెనక వచ్చే వాహనాలను అప్రమత్తం చేసి ఉండాలి. అవేవీ జరగకపోవడం వల్ల ఈ ఘోరం జరిగిపోయింది. అంటే ఇక్కడ 19మంది ప్రయాణికులు చనిపోవడానికి కారణాలు అనేకం. ఇక్కడ నిర్లక్ష్యం ఒక్కరిదే అని చెప్పడానికి లేదు. అందరి నిర్లక్ష్యం కలగలిసి ఆ ప్రమాదానికి కారణం అయింది. చిట్టచివరిగా స్లీపర్ బస్సు డ్రైవర్ మంటలు చూసి పారిపోయాడే కానీ, ప్రయాణికుల్ని హెచ్చరించలేదు. అదే జరిగి ఉంటే కనీసం మరణాల సంఖ్య బాగా తగ్గి ఉండేది. అదృష్టం బాగుంటే అందరూ ప్రాణాలతో బయటపడేవారు. కానీ బస్సు డ్రైవర్ ఆ పని చేయలేదు. మంటలు చెలరేగగానే బస్సుని ఆపేసి భయంతో పరుగులు తీశాడు. కనీసం ఏ ఒక్కర్నీ అలర్ట్ చేయలేదని తెలుస్తోంది. ఇలా అందరి నిర్లక్ష్యం ఆ బస్సుని మంటల్లోకి నెట్టేసింది. 19మంది ప్రయాణికులు సజీవ దహనం కావడానికి కారణం అయింది.

## అన్న బాటలోనే షర్మిల



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** ఏపీలో రాజకీయాలు చాలా విచిత్రంగా నడుస్తున్నాయి. ఒకవైపు అధికారంలో ఉన్న కూటమి ప్రతిదాన్నీ వీలైనంత ఎక్కువ ప్రచారం చేస్తూ అనుక్షణం ప్రజల నాలుకలపై ఉండడానికి ప్రయత్నిస్తుంటే మరువైపు ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఎక్కడో వెనకడుగు వేస్తున్నారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి తగ్గట్టే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక సమయాల్లో ఏపీలో ఉండటం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంటే ఇప్పుడాయన చెల్లెలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా అదే బాటలో ఉంటున్నారు. రాజకీయాల్లో ఇది సరైన స్ట్రాటజీ కాదని నిపుణులు అంటున్నారు.2019 ఎన్నికలకు ముందు తాను "అమరావతిలోనే సొంత ఇల్లు కట్టుకున్నానని చంద్రబాబు ఆ సాహసం చేయడం లేదని" పదేపదే చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 2024లో పార్టీ ఓడిపోయాక వీలైనంత ఎక్కువ సమయం బెంగుళూరులోనే ఉంటున్నారనే అభిప్రాయం సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. నేతలు ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించాల్సిన అవసరం వచ్చినా లేక రాష్ట్రంలో ఏదైనా అవాంతరం వచ్చినా వెంటనే రియాక్ట్ అవ్వాల్సిన సమయాల్లో బెంగళూరులో ఉన్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లికి వచ్చే వరకు వాళ్లు వెయిట్ చేయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి తుపాన్ సమయంలో కూడా అయన బెంగళూరులోనే ఉన్నారు. విజయవాడకు రావాల్సి ఉన్నా విమానాలు క్యాన్సిల్ కావడంతో ఆయన రాలేకపోయారు. దీన్ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. దీనివల్ల జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం లేదని అభిప్రాయం ఎక్కువగా ప్రచారం అవుతోంది.

రాజకీయంగా అన్నతో విభేధించి సొంత దారిలో వెళుతున్న షర్మిల నివాసం విషయంలో మాత్రం అన్న బాటలోనే వెళుతోందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. నిజానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న ఆమెకు సొంత పార్టీ నుంచే చాలా విమర్శలు వస్తున్నాయి. పార్టీలో అసమ్మతిని సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఆమెకు ఉంది. తుపాను లాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారంలో ఉన్నా లేకపోయినా రాజకీయ పార్టీల అధినేతలు ప్రజలకు నేతలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు ఒక భరోసా ఉండడంతోపాటు సమన్వయంతో పని చేసే అవకాశం ఉంటుంది. కానీ షర్మిల వీలైనంత ఎక్కువగా హైదరాబాదులో ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో ఇల్లు కొన్నారన్న ప్రచారం జరిగినా ఆమె ఇంతవరకు అక్కడకు వెళ్ళింది లేదు. ఆమె కుటుంబ వ్యవహారాల రీత్యా ఎక్కువగా విదేశాల్లో ఉన్న పిల్లల దగ్గరకు వెళుతున్నారు. మరోవైపు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా తన కుమారుడిని ప్రాజెక్ట్ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు ఎత్తుకున్న షర్మిల తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. కానీ ఎందుకో మరి ఆమె ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇది రాజకీయంగా చాలా రాంగ్ స్ట్రేటజీ అని విశ్లేషకులు చెప్పున్నారు. ఇలాంటి విషయాల్లో కూటమి చాలా వేగంగా దూసుకుపోతోంది. అది తుపాను అయినా వరదైనా ప్రచారంలో మాత్రం ఏ లోటూ రానీయదు. కొన్నిసార్లు ఈ ప్రచారం ఒక హద్దు దాటిందని, అతివృష్టి చేస్తున్నారని ట్రోల్స్ వస్తున్నా అనుక్షణం ప్రజల దృష్టిలో ఉండడానికి కూటమి ప్రయత్నిస్తోంది. ఈ ప్రచారంతో పోటీ పడడం మాట ఎలా ఉన్నా ముందు సొంత పార్టీ నేతలకు అందుబాటులో ఉండడానికి జూ జగన్, షర్మిల లాంటి నేతలు స్థానికంగా ఎక్కువగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని అనువజ్ఞులు చెబుతున్నారు. కమ్యూనిస్టు నేతలు కూడా ఇప్పటికే వరద ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి పిల్లలు, రెండు వేరు వేరు పార్టీలకు అధినేతలు ఇలాంటి విషయాల్లో వెనుక పడడం రాంగ్ స్ట్రాటజీ అనే అభిప్రాయం చాలా మందిలో ఉన్న మాట వాస్తవం. మరి ఇప్పటికైనా జగన్, షర్మిల ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

### సత్యసాయి శత జయంతి వేడుకలు..

## ప్రభుత్వం నిర్వహిస్తే తప్పేంటి

### హైకోర్టు వార్నింగ్



**అనంతపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. లౌకిక దేశంలో మతపరమైన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై పటిషనర్ అభ్యంతరం తెలిపారు. అయితే సత్యసాయి ట్రస్ట్ చేసిన ప్రజా సేవలను పరిగణనలోకి తీసుకుని గౌరవించడంలో తప్పేముందని సూటిగా ప్రశ్నించింది. పిటషన్‌ను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఖర్చులు విధిస్తూ.. వ్యాజ్యాన్ని కొట్టివేస్తామని వార్నింగ్ ఇచ్చింది. పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. నవంబరు 23న జరిగే ఈ వేడుకలకు హాజరు కావాలని.. ఇప్పటికే ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మంత్రులకు.. శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆహ్వానాలు అందజేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ కూడా హాజరు కానున్నారు. అయితే ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో అభ్యంతరం తెలిపారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పటిషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది.సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని భారత హేతువాద సంఘాన్ని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగునీరు అందించారని.. ఈ విషయం రాష్ట్రానికి వచ్చిన కొత్తలో తన సహచరుల ద్వారా తనకు తెలిసిందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అంతే కాకుండా ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని పిటిషనర్‌కు ఈ సందర్భంగా హైకోర్టు గుర్తుచేసింది. ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పేముందంటూ వెంకట సుబ్బయ్యను సూటిగా ప్రశ్నించింది. తాను దాఖలు చేసిన పిల్‌ను వెంకట సుబ్బయ్య వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధించి పిల్ కొట్టేస్తామని వార్నింగ్ ఇచ్చింది. నిజంగా ప్రజా ప్రయోజనం ఉన్న వ్యాజ్యాలపై దృష్టి సారించాలని హితవు పలికింది. విచారణ సందర్భంగా భారత హేతువాద సంఘం తరపున వాదించిన న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్.. లౌకిక రాజ్యంలో మతపరమైన కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడానికి వీలు లేదన్నారు. దీనికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి కౌంటర్ వాదనలు వినిపించారు. వివిధరకాలుగా ప్రజా సేవచేసిన 22మంది వ్యక్తుల జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు నివేదించారు. సత్యసాయి నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో పలు సామాజిక సేవలు అందుతున్నాయని వెల్లడించారు. శ్రీసత్యసాయి సేవలను పరిగణనలోకి తీసుకొని జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. సరైన అధ్యయనం చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఎలా జారీ చేస్తుందని పిటిషనర్‌ను ప్రశ్నించారు.

## రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

❖ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్






**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025కు సంబంధించిన బెలూన్ ఎగురవేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలను విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలకు సంబంధించి ఈరోజు బెలూన్ ను ఎగురవేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, తహసీల్దార్ మోహన్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, రెవెన్యూ క్రెడిట్ సొసైటీ ట్రెజరర్ సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శిగా అజ్మతుల్లా



**రాయచోటి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణానికి చెందిన ముఖ్య వైకాపా కార్యకర్త అయిన తనను జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శిగా పఠాన్ అజ్మతుల్లాను నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పఠాన్ అజ్మతుల్లా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ ప్రచార బాధ్యతలను అప్పగించినందుకు.. గత ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అభివృద్ధి గురించి ప్రచారాన్ని ప్రజలలో తీసుకెళ్తూ, అన్ని నియోజక వర్గాలలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనకీ పదవి రావడానికి సహకరించిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు అమర నాథ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## షాషావలి మృతికి సంతాపం



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** పామిడి పట్టణంలోని మహాత్మ ఆటో యూనియన్ సభ్యుడు షాషావలి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఆటో స్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు షాషావలి సేవలను స్మరించుకున్నారు. యూనియన్‌లో సత్సహచరుడిగా అందరితో మమకారంగా కలిసిమెలిసి ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆత్మీయ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వలి, నాగరాజు, శివ, శీన, రామంజి, భాస్కర్, అన్వర్, సుంకప్ప, పుల్లయ్య, ఓబులేసు, పండు, సురేష్,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల సేవలో ప్రభుత్వం

❖ మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి



**గోరంట్ల, సూర్య వాస్తవం అక్టోబర్ 31:** పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు శనివారం కదిరి నియోజక వర్గం లోని తలుపుల మండలం పెద్దన్న వారిపల్లి కి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం కదిరికి వెళుతున్న శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి కలిశారు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగరాదు

## టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా చూసుకోవాలి

## అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ ఆనంద్





**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బాల్య వివాహ నిరోధక సమన్వయ కమిటీ / మిషన్ శక్తి జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, మానభంగం, ఉమెన్ ట్రాఫికింగ్, గృహ హింస, వేధింపుల కేసులకు సంబంధించి వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్సి), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, (సిడబ్ల్యుసి), పోలీస్ వారు కలిసికట్టుగా పనిచేయాలని, అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీసు వారి వద్దకు వచ్చిన కేసులని వన్ స్టాప్ సెంటర్ వారికి తెలియాలని, వన్ స్టాప్ సెంటర్ వారు సిడబ్ల్యుసి వారికి తెలపాలని, వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీస్ వారి రిపోర్టు ఒకే లాగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, మానభంగం, ఉమెన్ ట్రాఫికింగ్, గృహ హింస, తదితర కేసులకు సంబంధించి ఎంత మంది బాధితులకు పరిహారం అందజేశారు, ఇంకా ఎంతమందికి ఇవ్వలేదు అనేది చూసుకుని, బాధితులకు పరిహారం అందించేందుకు అవసరమైన ప్రొసిడింగ్స్ ఇవ్వాలని, ఇందులో ఎలాంటి పెండింగ్ ఉండడానికి వీలులేదని, సత్వరంగా బాధితులకు పరిహారం అందించేలా చూడాలన్నారు. బాల్య వివాహాలపై సచివాలయ వారిగా ఏఎన్ఎంలు, అంగన్వాడి వర్కర్లకు అవగాహన కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా అందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలపై అన్ని గ్రామాల్లో స్లోగన్స్, పెయింటింగ్స్ వేశారా అనేది ఫోటోగ్రఫీ ప్రూఫ్ తో వివరాలు అందించాలని జడ్పి అధికారులను ఆదేశించారు. ప్రతినెల నిర్వహించే గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు రాకుండా చూసుకోవాలని, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో చైల్డ్ లైన్ నంబర్లు ప్రదర్శించాలన్నారు. పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలు 10 రోజులపాటు పాఠశాలకు రాకపోతే అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు వారి ఇంటికి వెళ్లి ఎందుకు రాలేదనేది తెలుసుకుని బాల్య వివాహం జరుగుతుందా అనేది ట్రాక్ చేయాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ల ద్వారా పది రోజులపాటు చిన్నారులు పాఠశాలకు రాకపోతే మెయిల్ ద్వారా ఆ చిన్నారి పేరు, పాఠశాల, సచివాలయం, మండలం వివరాలు ఐసిడిఎస్ పిడికి వెళ్లేలా చూడాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వివరాలు ఇవ్వాలన్నారు. అలా వచ్చిన వివరాల్లో ఒక్క బాల్య వివాహం జరిగినా చర్యలు తప్పవని, ఈ విషయమై అంగన్వాడీ వర్కర్లకు, సూపర్వైజర్లకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతినెలా పిడి మానిటర్ చేయాలన్నారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 13 బాల్య వివాహాలు నమోదు కాగా, నమోదైన ప్రతి కేసులోనూ బైటండోవర్స్ చేయించాలని, 2 నుంచి 5 లక్షల వరకు జరిమానా వసూలు చేయించాలన్నారు. అన్ని కేసుల్లోనూ బైటండోవర్స్ జరగాలని, డిసిపిఓ దీనిని మానిటర్ చేయాలన్నారు. కింది స్థాయిలో అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, బాల్య వివాహం, టీనేజ్ ప్రెగ్నెన్సీకి సంబంధించి ఎలాంటి కేసు నమోదైన వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు నమోదు అవుతున్నాయో అక్కడ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ అథారిటీ సర్వీస్ సెక్రటరీ ఎన్. రాజశేఖర్, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిపిఓ మంజునాథ్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిస్టిక్ మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శ్రీదేవి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సీడీపీఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధిగా 'సొసైటీ'

**ఎంపీ బస్తిపాటి నాగరాజు, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్**







**కర్నూల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** కర్నూల్‌లో జిల్లా పశువుల అభివృద్ధి సంఘం సమావేశ భవనము నందు శుక్రవారం డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కో ఆపరేటివ్ వర్క్ షాప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొని మాటాడుతూ ఈ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ రైతులకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఆ పని చేస్తుందని దీని అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ సహకార సొసైటీలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతినా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైతులకు పంట నష్టం జరగకుండా వారి పంటలను గిట్టుబాటు ధరకు ఈ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా కూటమి ప్రభుత్వం కొని రైతులకు ఆర్థికనష్టం జరగకుండా చర్యలు తీసుకోనబడుతుందని తెలియజేశారు. వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం.. రైతుల ప్రభుత్వం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ నూతన టెక్నాలజీ అందుబాటులో ఉంచడం జరిగింది. టెక్నాలజీని రైతుల ఉపయోగించి ఉత్తమ పంటలను పండించు కోవాలని తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతుగా అన్ని విధాలుగా శ్రమిస్తూ సంఘాన్ని అభివృద్ధి పథములో నడుపుతామని అందుకుగాను లోక్‌సభ సభ్యులైన బస్తిపాటి నాగరాజు సహకారం అన్ని విధాలుగా తమకు ఉందని తెలిపారు. ముఖ్య అతిధులుగా హాజరైన కర్నూలు జిల్లా సహకార అధికారి అయిన వెంకట కృష్ణ ప్రసంగిస్తూ ఉమ్మడి కర్నూలు జిల్లా యందు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా సహకార ఆడిట్ అధికారి అయిన చెన్నమ్మ మరియు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కే.రామకృష్ణ డి ఎల్ సి ఓ నాగారమణయ్య, జయకర్, పుల్లయ్య మరియు బిజినెస్ మేనేజర్ వి.రాజేష్ కుమార్, సహకార పరపతి సంఘాల సీఈఓలు మరియు కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘము ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతము చేశారు.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం








**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉక్కు మనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు.. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని సుమారు ఐదు వందల అరవై సంస్థానాలను విలీనం చేసిన ఘనత వల్లభాయ్ పటేల్గారికీ దక్కుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి దేశ చరిత్రను , స్వాతంత్ర పోరాట యోధుల విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని అందువలన ప్రపంచ నలుమూలల నుండి విదేశీయులు, భారతీయ సనాతన సాంప్రదాయాలను తెలుసుకొని ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. భారతదేశం కశ్మీర్ నుంచి కన్నియాకుమారి వరకు భారతీయులందరూ ఒక్కటే అనే భావన సంస్థానాల విలీనం వలన సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. దేశ ఏకీకరణ స్ఫూర్తిని కలిగించటానికి జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను అందరితో చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ వి.వెంకటరమణ, పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి.ప్రతాప్ రావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.రెడ్డయ్య, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టానికి తూట్లు..!

**గుత్తిలోని ఓ స్వచ్ఛంద సంస్థ ఇష్టారాజ్యం - సమాచారం ఇవ్వకుండా నాటకాలు**

**కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులు స్వాహా సొమ్మును రికవరీ చేయాలని కోరుతున్న ప్రజలు..!**







**అనంతపురం బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** అనంతపురం జిల్లా గుత్తిలోని ఓ స్వచ్ఛంద సంస్థపై అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కొల్లగొడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఆ సంస్థకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి, ఎంత ఖర్చు చేశారన్న దానిపై సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగినా ఇవ్వడం లేదు. ఆర్టీఐ కింద సమాచారం ఇవ్వకుండా ఆ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాటకాలు ఆడుతున్నారు. ఇదంతా తెలిసినా సంబంధిత అధికారులు అవినీతి పరులకే కొమ్ముకాస్తున్నారు. అవినీతి,, అక్రమాల్లో ఆ అధికారులకు కూడా వాటా ఉందని ప్రజలే విమర్శిస్తున్నారు. సమాచార హక్కు చట్టం కింద వివరణ అడిగినా ఉద్యేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా అర్జిదారులకు బోల్తా కొట్టిస్తున్నారు. గుత్తి కేంద్రంలోని పేరు మోసిన ఓ స్వచ్ఛంద సంస్థ సేవల ముసుగులో కోట్ల రూపాయల దోపిడీ పాల్పడిరది. ప్రజలకు సేవలు చేస్తున్నట్టు నటిస్తూ కోట్లరూపాయలను స్వాహా చేస్తోంది. విదేశాల నుంచి నిధులు సేకరించడం, దాతల నుంచి విరాళాలు సేకరించడంతో పాటు ప్రభుత్వ శాఖలోని కొన్ని విభాగాలల్లో కూడా భాగస్వామ్యంగా ఉన్నాయి. ముఖ్యంగా రైతులకు చెట్ల పంపిణీ, విత్తనాల సేకరణతో పాటు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందించడం అనేకరకాల కార్యక్రమాలు చేపడుతోంది. రైతులు, ప్రజలకు అందిన ప్రతిసేవలో కమీషన్లు దండుకున్నట్టు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో జరిగిన పనులు వేరు, కాగితాల్లో చూపే లెక్కలు వేరు. కనీసం సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ నిధుల వ్యయాలు, ఇతర ఖర్చుల వివరాలు అడిగినా ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోంది. పది సంవత్సరాల కాలంలో అందిన సేవల్లోను, నిధుల వ్యయం, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల దుర్వినియోగం ఇలా ప్రతి ఒక్కదానిపై ఆడిటింగ్ చేపట్టి స్వాహాకు గురైన ప్రభుత్వ ధనాన్ని రికవరీచేయాలని ప్రజలు కోరుతున్నారు. డిఎంఅండ్ హెచ్ కార్యాలయంలో గుత్తిలోని ఓ స్వచ్ఛంద సంస్థకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు, ఖర్చుల వివరాల కోరుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసి కొన్ని నెలలు అవుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. పైగా ఆ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చెప్పే మాటలకే తానా అంటే తందానా అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమాచార హక్కు చట్టం నిబందనలను ఉల్లఘించిన ఆ స్వచ్ఛంద సంస్థపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిధులను ఆపేయాలని, గత పది సంవత్సరాల కాలంలో కేటాయించిన నిధులు, వ్యవయాలపై సమగ్ర విచారణ, ఆడిటింగ్ చేయాలని, స్వాహాకు గురైన ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఒక సంతకం పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట

**పీపీపీ విధానంతో వైద్య విద్యలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు దూరం : వైసీపీ**





**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** ఒక సంతకం పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందని మైనార్టీ నేతలు పేర్కొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా నగరంలోని పాతూరు మసీదులో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్,వైసీపీ నగర అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం ,మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ పీపీపీ విధానం వల్ల వైద్య విద్యలో మైనార్టీలకు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనారిటీలకు అందించిన 4 శాతం రిజర్వేషన్లు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చి 16 నెలలు అవుతున్నా ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీ లకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ప్రధానంగా 50 ఏళ్లకే మైనార్టీలకు పెన్షన్, హజ్ హౌస్‌కు నిధులు కేటా యింపు, వడ్డీ లేకుండా రూ.5 లక్షల ఋణాలు కేటా యింపు, దుల్హన్ పథకం అమలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా యువతకు రూ.2-5లక్షవరకు రుణ సహాయం, మౌజంలకు రూ.5వేల నుండి రూ.10వేలకు పెంపు హామీలు అమలు ఏమైందని ఆయన ప్రశ్నిం చారు. గతంలో ముస్లిం మైనారిటీలకు అన్ని విధాలా గుర్తింపు ఇచ్చిన ఘనత వై.ఎస్ కుటుంబానికి మాత్రమే దక్కిందన్నారు. అదే విధంగా అనంతపురం నగ రంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముస్లిం మైనారి టీలకు రాజకీయ గుర్తింపు అందించారన్నారు. ముస్లిం మైనారిటీలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మైనార్టీ విభాగం నగర అధ్యక్షులు మన్సూర్ మాట్లా డుతూ వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకు వచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తిచేసి ప్రజ లకు అందించాలన్న ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5కాలేజీలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందోన్నారు.అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజాఉద్యమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు ఇషాక్, రహం తుల్లా, కో అపన్ మెంబర్ షంశుద్దిన్, నాయకులు బాబా, ఖాజా, హాబీబుల్లా, మహమ్మద్, అఫ్జల్, సురేష్ పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని (జాతీయ ఐక్యత దినోత్సవం) టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సీసీ యూనిట్ మరియు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఐక్యత పరుగును టీసీ ఉన్నత పాఠశాల నుండి ఆర్టీసీ ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. తర్వాత దేశ ఐక్యతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి గురించి మననం చేసుకొని, ఘనంగా నివాళి అర్పిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామకుమార్, ఎన్సీసీ అధికారి వై.రామాంజనేయులు, స్కౌట్ మాస్టర్ రాహుల్, ఉపాధ్యాయులు రమేష్ తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్పీలకు యాప్‌లపై అవగాహన

**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** గుత్తి మున్సిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా సూచనలతో మున్సిపాలిటీలోని ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులతో పురమిత్ర సోషియల్ మీడియా యాప్, ప్రగ్ న్యాయాప్‌లపై అవగాహన శిక్షణ ఇచ్చిన మెప్మా టి.యం.సి శ్రీనివా సరెడ్డి,సి.ఓ లు చంద్రశేఖర్, షరీఫ్, ఈ శిక్షణలో భాగంగా కమీషనర్ బి.జబ్బార్ మియా సూచనల మేరకు ఆర్. పి లు తమ పరిధిలో గల మహిళా సంఘాల సభ్యులలో స్మార్ట్ ఫోన్ ఉన్న సభ్యులకు పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేయించి ప్రభుత్వ సర్వీసులైన శానిటేషన్, వాటర్ సప్లై,వీధి లైట్లు,డ్రైనేజీ, మహిళా సంఘాల గ్రీవెన్సులపై గ్రీవెన్సులు పంపడంపై ప్రత్యేక ప్రోగ్రెస్‌గా పరిగణించి మున్సిపల్ పరిధిలో పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు తమ ఇంటి పన్ను, వాటర్ ట్యాక్స్, ఎంక్రోచ్మెంట్స్ ఫీజు, యాప్‌లోని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడేలా



ఆర్.పిలు పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు సేవలు వినియోగించు కునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమీషనర్ బి.జబ్బార్ మియా ఆదేశాలుగా టి. యం.సి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. మెప్మా సిబ్బంది, ఆర్.పిలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నియామకాల్లో నిబంధనలు ఉల్లంఘించొద్దు

**❖ ఐసీడీఎస్ శాఖ సమీక్షలో కలెక్టర్ ఆనంద్**




**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన ఉండడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ లో ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్ పరిధిలో జిల్లాలో వర్కర్లు 36, హెల్పర్లు 68 మంది కలిపి 104 పోస్టులకు సంబంధించి ఖాళీలను భర్తీ చేయాలని, ఈ విషయమై రోస్టర్లు సక్రమంగా పెట్టి వచ్చే మూడు, నాలుగురోజుల్లో ఫైల్ సర్క్యులేట్ చేయాలన్నారు. వర్కర్లు, హెల్పర్ల నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన ఉండడానికి వీలులేదని, రిజర్వేషన్ ఉంటే సరిగా చూసుకోవాలని, వివరాలను జిల్లా వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. చిన్నారుల నమోదు (ఎన్రోల్మెంట్)కు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిజికల్ డేటాకు, ఆన్లైన్ డేటాకు తేడా ఉండరాదన్నారు. జిల్లాలో అండర్ వైట్ కు సంబంధించి సివియర్ కేటగిరీలో 5,000 మంది పిల్లలు ఉన్నారని, సూపర్వైజర్లు ప్రతినెల సివియర్ కండిషన్లో ఉన్న కేసులను మానిటర్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు బాగా పనిచేస్తే ఐసిడిఎస్ శాఖ బాగుంటుందని, ఈ వ్యవస్థలో సూపర్వైజర్లు చాలా ముఖ్యమని, వారు గట్టిగా పని చేస్తే రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల కాలంలో సివియర్ కేటగిరిలో పిల్లలు లేకుండా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సివియర్ కేటగిరీలో ఉన్న పిల్లవాళ్ళను కేటగిరి నుంచి బయటకు తీసుకురావాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు ఆన్లైన్ లో ఖచ్చితంగా నమోదు చేయాలని, అందులో కొలతలు మారడానికి వీలులేదని, ఈ విషయంలో తప్పు దొరికితే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. ఆన్లైన్లో పిల్లల ఎత్తు, బరువు ఖచ్చితంగా నమోదు చేసేలా క్షేత్రస్థాయి వారికి శిక్షణ ఇవ్వాలని, ఈ విషయమై ఐసిడిఎస్ పిడి తనిఖీలు చేయాలన్నారు. సివియర్ కేటగిరీ కేసులు జిల్లాలో ఉండడానికి వీలు లేదని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రతినెల అన్ని రకాల సరుకులను సమయానికి సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

## పామిడిలో 'కోటి సంతకాల సేకరణ'



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి సూచనలు మేరకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడంపై దానికి వ్యతిరేకంగావైయస్సార్ కాంగ్రెస్ చేపట్టిన" కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శుక్రవారం కార్యక్రమాన్ని పామిడి టౌన్ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి సూచనలతో 4వ వార్డ్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి 4వ వార్డు ప్రధానకార్యదర్శి ఓబులేసు, రమేష్ నాలుగో వార్డ్ కార్యదర్శి రవి. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నవీన్. యూత్ లీడర్ భార్గవ్. యూత్ లీడర్ రాజు. విద్యార్థి విభాగ లీడర్ సురేష్. స్టూడెంట్ రింగ్ కమిటీ అధ్యక్షుడు. రాజు చరణ్. వాలంటరీ విభాగ కార్యదర్శి. రాజశేఖర్ మరియు వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోండి

**❖ పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జోష్ణ దేవి**




**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జోష్ణ దేవి స్పష్టం చేశారు. జిల్లా జడ్జి ఆదేశాల మేరకు, రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణపై శుక్రవారం పత్తికొండలో న్యాయవాదులతో కలిసి ఆమె భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జోష్ణ దేవి మాట్లాడుతూ.. మద్యపానం చేసి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, వాహన వేగాన్ని నియంత్రించుకోవాలని కోరారు. రోడ్డు నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా, న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సందేశాన్ని అందించారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## శభాష్ పోలీస్.. అంటున్న మండల ప్రజలు

❖ఏడాది క్రితం తప్పిపోయిన అబ్బాయిని పట్టుకున్న గుమ్మగట్ట పోలీసులు
❖రూరల్ సీఐ వెంకటరమణ బృందానికి పిల్లాడి తల్లిదండ్రుల కృతజ్ఞతలు



**రాయదుర్గం, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** సంవత్సర క్రితం తప్పిపోయిన పిల్లవాడి ఆచూకీ కనుక్కొని పట్టుకున్న రూరల్ సీఐ వెంకటరమణ బృందానికి మండల ప్రజలు, పిల్లవాడి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. శభాష్ పోలీస్ అంటూ పోలీసులపై ప్రశంసలు కురిపించిన ప్రజానీకం. మండల పరిధిలోని గోనభావి గ్రామానికి చెందిన వడ్డే మారెప్ప, వడ్డే ఈరక్క మూడో కుమారుడు వడ్డే ఆంజనేయులు 15 10 2024వ తేదీన ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. తన కుమారుడు కనిపించట్లేదని ఆ దంపతులు గుమ్మగట్ట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. పోలీసులు బాలుడు మిస్సింగ్ కేసు నమోదు చేసి సంవత్సరము నుండి వేరువేరే ప్రాంతాలకు పోలీస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో గాలింపు చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు,ఆదేశాల మేరకు... తప్పిపోయిన వడ్డే ఆంజనేయులను స్పెషల్ టీం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరంలో పట్టుకొని తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించారు. సంవత్సరం నుండి కొడుకును తపిస్తూ ఆ దంపతులు కన్నీరు తో బాధపడుతూ కృంగిపోయిన తల్లిదండ్రులకు రూరల్ సీఐ వెంకటరమణ సిబ్బంది తప్పిపోయిన బాలుని తల్లిదండ్రులకు అప్పగించగా, బాలుడి తల్లిదండ్రులకు ఆనందానికి అవధులు లేకపోయాయి. అనంతరం బాలుడి తల్లిదండ్రులు జిల్లా ఎస్పీ జగదీష్, డీఎస్పీ రవిబాబు సీఐ వెంకటరమణ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాలసముద్రంలో పౌర హక్కుల దినోత్సవం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** గోరంట్ల మండలంలోని పాలసముద్రం గ్రామ పంచాయతీలో శుక్రవారం గోరంట్ల తహసీల్దార్ మారుతి అధ్యక్షతన ఆర్. డి. టీ.భవనం నందు దళితులకు పౌరహక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కమలాబాయి, హెడ్ కానిస్టేబుల్ రామానాయక్, ఏస్ సి , ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబెర్ రామాంజినేయులు, పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, వి.ఆర్.ఓ.రమేష్ బాబు, సెక్రటరీ కుమార్, మనోహర్,మూర్తి,గంగాధర్, బూదిలి లక్ష్మి పతి, కాటే పల్లి అంజి, అక్లా నాయక్, ఇల్లూరు నరసింహ , వెంకటేష్ప, కాలని వాసులు పాల్గొన్నారు , ఈ సందర్భంగా ఎస్. సి.కాలని ప్రజలు స్మశానవాటిక స్థలం చూపించాలన్నారు. రోడ్లు,నీళ్ళు సమస్యలు తెలియజేశారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## హైవే రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



**గోరంట్ల, సూర్య వాస్తవం అక్టోబర్ 31:** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆధ్వర్యంలో వేగంగా జరుతున్న హైవే రోడ్డు విస్తరణ పనులను కూటమి నాయకులు కార్యకర్తలు శుక్రవారం పరిశీలించారు, ఈ కార్యక్రమంలో హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, సహకార సంఘం చైర్మన్ లు చందమూరి గోపాల్ రెడ్డి,రవి మోహన్, డైరెక్టర్ లు నబీ రసూల్, గంగాధర్,వార్డు సభ్యులు నాగరాజు,రామచంద్ర రెడ్డి,ఉస్మాన్ ఖాన్, రఫీక్, బుషబ దేవుడు, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి: డీఎస్పీ





**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** విధి నిర్వహణలోతమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరులకు నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మదనపల్లి పట్టణంలో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ మహేంద్ర గారి యొక్క ఆధ్వర్యంలో మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించి విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసాంఘిక శక్తులను ఎదుర్కొంటూ అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని వారి స్ఫూర్తితో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ ర్యాలీలోమదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది మరియు మహిళా పోలీసులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ - సర్దార్ జయంతి సందర్భంగా రాయచోటిలో 'ఐక్యత కోసం పరుగు'

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా.. "ఏక్తా దివస్" కార్యక్రమంలో భాగంగా రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ (బంగ్లా) వరకు" ఐక్యత కోసం పరుగు" ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఉదయం " ఐక్యత కోసం పరుగు" ర్యాలీ ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారు, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ లోజిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి జరుపుకుంటున్నామని చరిత్రలో ఈరోజు కీలకమైన దినముగా మనందరం గుర్తుంచుకోవాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రానికి ముందు స్వాతంత్రానికి తర్వాత మన దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని, ఆయన నడిచిన బాటలో మనమందరం నడవాలని ప్రజలకు సూచించారు. స్వాతంత్రం తరువాత మన దేశంలో ఉన్న దాదాపు 560 పైగా ఉన్న సంస్థానాలను ఒకటిగా చేసి భారతదేశాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. అప్పుడు ఉన్నటువంటి సంస్థానాన్ని అన్నింటినీ ఎంతో క్లిష్టమైన హైదరాబాద్ సంస్థానాన్ని ఆపరేషన్ పోలో ద్వారా భారతదేశంలో




విలీనం చేసేందుకుఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ అనే దిశగా భారతదేశంలో స్టీల్ ఫ్రేమ్ గా పిలవబడే భారత సివిల్ సర్వీసెస్ దేశ నిర్మాణంలో మరియు పరిపాలనలో ముఖ్యపాత్ర పోషించగలుగుతున్నాయి. అంటే అది సర్దార్ పటేల్ వల్లనే సాధ్యమైందని తెలిపారు. 2014 నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వివిధ రకాల కార్యక్రమాలను అక్టోబర్ 31న నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాయచోటి నందు ఐక్యత కోసం పరుగు" (%=బఅ టశీతీ ఖఅఱ్‌ఎ%) మనమంతా కలిసి జరుపుకోవడం అభినందించదగ్గ విషయమని,సర్దార్ వల్లభాయ్ పటేల్ సమైక్య భారత్‌కు దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారు.వివిధ సంస్థానాలు, రాష్ట్రాలు, వివిధ కులాలు, మతాలను భారతదేశంలో ఐక్యత అయ్యేందుకు కృషి చేశారని,స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధాన మంత్రిగా, హోంమంత్రిగా సేవలందించిన దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మనందరం ఐక్యత గా ముందుకు సాగాల్సిన అవసరం తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేశారు.దేశ ఐక్యత సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి "ఏక్తా దివస్" ప్రతిజ్ఞ ను అందరూ చేశారు. అనంతరం పరుగు పందెంలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి. రవికుమార్, ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు, తహసీల్దార్ పి. నరసింహ కుమార్, ఎన్.సి.సి, స్కౌట్ విద్యార్థులు, జూనియర్ కళాశాల, పాఠశాల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.









# సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శనీయం: జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, భారతదేశాన్ని ఐక్యతగా చేయడంలో ఆయన కృషిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు, శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం "యూనిటీ ఆఫ్ రన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెట్రోల్ బంక్ సమీపంలోని రింగ్ రోడ్ వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై, పచ్చ జెండా ఊపి యూనిటీ రన్‌కు శ్రీకారం చుట్టారు, రింగ్ రోడ్ నుండి ఎస్పీ కార్యాలయం వరకు సుమారు మేర కొనసాగిన ఈ పరుగు కార్యక్రమంలో, ఎస్పీ కూడా పోలీస్ సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారు ప్రజలలో ఐక్యత యొక్క ప్రాముఖ్యతను చాటుతూ, దేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాన్ని గుర్తు చేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ"సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన ఈ యూనిట్ ఆఫ్ రన్ కార్యక్రమం నిర్వహించడానికి ఎంతో ప్రత్యేకత ఉందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1947లో ఆయన ఉప






ప్రధానిగా మరియు హోం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో 40% రాష్ట్రాలు మన దేశంలో కలవకుండా స్వతంత్ర పాలన కొనసాగిస్తూ ఉండేవి. భారతదేశంలో కలవము కానీ మిగతా ఏ దేశంలో అయినా కలుస్తామని ఆ దేశ పాలకులు చెబుతూ ఉండే వారు భారతదేశంలో ఈ 40 శాతం రాష్ట్రాలు కలవకపోతే స్వతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన స్వతంత్ర సమర యోధులు త్యాగాలకు అర్థం లేకుండా పోతుందని పటేల్ భావించారు. అలాంటి సమయంలో పటేల్ కఠిన నిర్ణయం తీసుకొని రాష్ట్ర పాలకులపై ఒత్తిడి తెచ్చి భారతదేశంలో ఐక్యం చేసి ఉక్కు మనిషిగా పేరు గడిచారని ఎస్పీ తెలియజేశారు. 40 శాతం స్వతంత్ర రాష్ట్రాలను భారతదేశంలో ఐక్యం చేయడం ద్వారా దేశ సమగ్రతకు పునాది వేశారు. ఆయన ధైర్యం, దృఢనిశ్చయం మనందరికీ ఆదర్శమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఈ యూనిటీ ఆఫ్ రన్ నిర్వహిస్తూ, ప్రజలలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేస్తున్నామని తెలిపారు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు వ్యాయామాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి. ఏ సమస్య వచ్చినా దానిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ లా గట్టిగా, స్థిరంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంతో ముందుకు సాగితే ఏదైనా సాధ్యమని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని ముఖ్యమైందన్నారు. దేశం యొక్క ఐక్యత సమగ్రత భద్రతను కాపాడడానికి నన్ను నేను అంకితం చేసుకుంటానని నాతోటి వారందరిలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను, నా దేశం యొక్క అంతర్గత భద్రతను నిర్ధారించడానికి నా సొంత సహకారం అందించాలని నేను నిర్ణయించుకున్నానని ఈ ప్రతిజ్ఞను జిల్లా ఎస్పీ చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు శివాంజనేయులు సురేష్, అర్ఐలు వలి,మహేష్, రవికుమార్, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు వీరన్న ,ప్రసాద్, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం: ఏఎస్పీ వెంకటాద్రి









**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని రాయచోటి పోలీసులు రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ( బస్టాండ్ సర్కిల్) నుండి బంగ్లా, టనా, వరకు పోలీసులు కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసులు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఎస్పీ అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ మాట్లాడుతూ పోలీస్ విధుల నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వారు చిరస్థాయిగా నిలుస్తారన్నారు. వారి సాహసం సదా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని అన్నారు పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిత్యం ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అర్బన్ సిఐ చలపతి, ఎస్సై బాలకృష్ణ, పట్టణ ఎస్ఐ విష్ణువర్ధన్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై పరిశీలన



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** శ్రీ సత్య సాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నగారి పల్లెలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేడు 1 వ తేదీన, శనివారం జరగనున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ లు పరిశీలించారు, అలాగే హెలిపాడ్ మరియు ప్రజా వేదిక బహిరంగ సభ వద్ద చేస్తున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు,ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్ల నిమిత్తం తీసుకున్న చర్యలను, భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మరియు ఎస్పీ సతీష్ కుమార్ లు వివరించారు,ఈ సందర్భంగా ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు అన్ని సమన్వయంతో పూర్తి చేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించిన మంత్రులు తెలిపారు.

## దుమ్ము కొట్టుకుపోతున్న నాయుడుపేట పట్టణ వీధులు

❖ ఇబ్బందులు పడుతున్న ప్రజలు, పాదచారులు





**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్ల తో పాటు వీధి రోడ్లు సైతం దుమ్ముకొట్టుకుపోతున్నాయి. దీనితో ఆయా మార్గాల వెంట వెళ్లే ప్రజలు, పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మొంథా తుఫాన్ ప్రభావంతో పట్టణంలోని వీధుల్లో బురద పేరుకుపోయిన విషయం తెలిసిందే.కాగా గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ కాస్తుంది.దీనితో ఆయా మార్గాల్లో వాహనాలు నడుస్తున్నడంతో దట్టమైన దుమ్ము వ్యాపిస్తుంది. దట్టమైన దుమ్ములో ప్రయాణిస్తున్న వాహన సాధకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కళ్ళు కనబడనంత దుమ్ము వ్యాపిస్తుండడంతో పాదచారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పట్టణంలోని పాత ట్రెజరీ గాంధీ పార్కు వెనుక ఉన్న రోడ్లు పై సెజ్ కు వెళ్లే భారీ వాహనాల కారణంగా దట్టమైన దుమ్ము వ్యాపిస్తుంది. ఈ మార్గం వెంట వెళ్లే వారి బాధలు వర్ణనాతీతం.ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన దుమ్మును తొలగించి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## నాయుడుపేటలో 2కే రన్



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో భాగంగా,పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం వారోత్సవాల ముగింపు కార్యక్రమాలను పురస్కరించుకొని శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం డి ఎస్ పి చెంచు బాబు, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, ఎంఈఓ లు 2 కె రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. తొలుత అధికారులు ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో సిఐలు సంగమేశ్వరరావు, ఎస్ఐలు నాగరాజు, ఆదిలక్ష్మి, శ్రీకాంత్, పిఎస్ఐ భానుప్రసన్న, పోలీస్, పురపాలక సంఘం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సరార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, బాల మోహన్ ల పర్యవేక్షణ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారత దేశపు మొదటి ఉప ప్రధాని మరియు హోమ్ శాఖ మంత్రిగా భారత దేశానికి ఎనలేని సేవలు అందించారు. భారత దేశాన్ని ఏకీకృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు, అందువల్ల ఆయనను భారత దేశ ఉక్కుమనిషిగా పిలుస్తారు. స్వాతంత్ర్యం తర్వాత 500 పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడానికి ఆయన కృషి చేశారని వక్తలు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత "రాష్ట్రీయ ఏకతా దివస్" ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిరహించారు ,ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు శ్వేతా, ధనమ్మ, లక్ష్మీ, సుహాసిని, అర్షియ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

❖ సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య

**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 31 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనల మేరకు, నాయుడుపేట పట్టణంలోని 07వ వార్డు అగ్రహారపేట , 08వ వార్డు రాజుగోపాలపురం ప్రాంతాల్లో వైయస్ఆర్సీపీ నాయకులతో కలిసి మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, నియోజక వర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఈ ఉద్యమం అవసరాన్ని వివరించారు. సంజీవయ్య మాట్లాడుతూ.. 'పేదలకు మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అందించాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు సంవత్సరాల్లోనే 17మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభించారు. ఇప్పటికే ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి, మరో రెండు పూర్తిదశలో ఉన్నాయి," అని తెలిపారు. "మిగిలిన 10 కాలేజీలను పూర్తి చేయాల్సిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరచేందుకు కుట్రలు పన్నుతోంది. పేదలంటే చంద్రబాబుకు చులకన భావమని, ప్రభుత్వ వనరులను మిత్రులకు అప్పగించి వేలకోట్లు దండుకోవాలని చూస్తున్నారని" అన్నారు. చంద్రబాబు నిర్ణయాన్ని ప్రజలు తిరస్కరిస్తారని హెచ్చరిస్తూ, ప్రజల మద్దతుతో ఈఉద్యమం మరింత బలంగా కొనసాగుతుందని సంజీవయ్య స్పష్టం చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబీరెడ్డి మణి రెడ్డి, కార్యక్రమ పట్టణ ఇంచార్జ్ మద్దాలి సోమశేఖర్ రెడ్డి, మాజీ మాజీ ఏఎంసీ చైర్మన్ తంబీరెడ్డి జనార్ధన్రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం దీపిక , వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, చదలవాడ కుమార్, బైనా మల్లికార్జున రెడ్డి, అమరేంద్రరెడ్డి, కటకం జయరామయ్య, 7,8 వార్డుల కౌన్సిలర్లు గంధవల్లి సిద్దయ్య బంగారు బాబు , సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి మరియు కౌన్సిలర్లు వైయస్సార్ సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

సీఐ జయ నాయక ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు







**రాయదుర్గం, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** పట్టణంలోని జాతీయ ఏకత్వ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి సీఐ జయ నాయక్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐ జయ నాయక్ మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక అని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దాదాపుగా 550 కి పైగా సంస్థానాలను భారతదేశంలో ఐక్య భారతి నిర్మాణానికి ఆయన కృషి చేశారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపముఖ్యమంత్రిగా, హోం శాఖ,స్టేట్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాండ్ కాస్టింగ్ శాఖల బాధితులు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశ సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించారన్నారు. దేశ ఐక్యత సమైక్యతకు కట్టుబడి ఉండేందుకు ప్రతిజ్ఞ చేశారన్నారు.ఐక్యత మార్చ్ ఫాస్ట్ (రన్ ఆఫ్ యూనిటీ) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాయ దుర్గం పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు సీఐ జయనాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె టి ఎస్ విద్యార్థులు ఎన్సిసి హెడ్మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యప్రసాద్‌కు ఘన స్వాగతం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** సత్యసాయి జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి గోరంట్ల మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు కార్యకర్తలతో కలసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఘన స్వాగతం పలికారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన తలుపుల మండలం పెద్దన్న వారిపల్లి లో శనివారం జరగనున్న సందర్భంగా గోరంట్లకు చేరుకోగానే మంత్రి ఎస్ సవితమ్మ పూల బోకె,శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వాగతం పలికారు,అనంతరం ఇద్దరు మంత్రులు టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి తేనీటి విందు తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, సర్పంచ్ నాగే నాయక్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్,సహకార సంఘాల చైర్ పర్సన్ లు బెల్లాల చెరువు చంద్ర, చందమూరి గోపాల్ రెడ్డి, రవి మోహన్, డైరెక్టర్ లు నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర,గంగాధర్, సుబ్బారెడ్డి,ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నాగరాజు, ఉమర్ ఖాన్, బీరే వేణు గోపాల్ రాయల్, వెంకట రెడ్డి, లక్ష్మీ నరసు, గంగం పల్లి సుబహాన్, రోహిత్, రుద్ర, కలీమ్ ఖాన్, మామిడి కాయల హరి ప్రసాద్ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# వల్లభాయ్ పటేల్ భారతదేశ సమైక్యతకు ప్రతీక





**కనేకల్, సూర్యవాస్తవం, అక్టోబర్ 31:** భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్150వ జయంతి ఉత్సవాలనురాష్ట్ర ప్రభుత్వం మరియు అనంతపురం జిల్లా పోలీస్ అధికారి ఎస్పి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం ఎస్డిపిఓ మార్గదర్శకత్వంలో,రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో,కనేకల్ పోలీస్ స్టేషన్ ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్ వి.నారాయణ రెడ్డి,ఏఎస్ఐ శంకర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ చంద్రమోహన్ మరియు వారి సిబ్బంది కలిసి జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద "ఏకతా దివస్ ప్రమాణ స్వీకారం"కార్యక్రమంనిర్వహించరు. విద్యార్థుల చేతుల్లో జాతీయ పతాకాలతో,సర్దార్ పటేల్ చిత్రపటాలతో "ఐక్యతే బలం.. భారత్ మాతా కీ జై"అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కనేకల్ ప్రధాన వీధులలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్-ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిబద్ధత, దృఢసంకల్పం కారణంగా స్వతంత్ర భారతదేశం ఒకటిగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యం తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేయడం ఆయన అత్యంత చారిత్రాత్మక కృషి. అందుకే ఆయనను దేశ ప్రజలు'భారతదేశపు ఉక్కుమనిషి'గా పిలుస్తారు" అని అన్నారు.సర్దార్ పటేల్ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించడం ఆయన త్యాగాలకు,సేవలకు దేశం ఇచ్చిన గౌరవం. ప్రపంచంలోనే ఎత్తైన 182 మీటర్ల విగ్రహం ఆయన దేశభక్తి,ఐక్యతా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది."అని అన్నారు.ప్రతి సంవత్సరము అక్టోబర్ 31న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా"ఏకతా దివస్" ను నిర్వహిస్తారని,సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకోవడం, దేశ ఐక్యత, సమగ్రత, భద్రత కాపాడే దిశగా ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# పోలీసు అమరవీరులకు జోహార్లు

## అమరవీరుల వారోత్సవాల ముగింపు రోజున భారీగా కొవ్వొత్తుల ర్యాలీ



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో ఘనంగా నివళులర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు... పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ వద్ద ప్రారంభమై సుభాష్ రోడ్డు, గిల్డ్ ఆఫ్ సర్వీస్ రోడ్డు, జిల్లా పోలీసు కార్యాలయం చేరుకుని అక్కడ ఉన్న పోలీసు అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర డిజిపి, రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మా పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించడం జరిగిందని పేర్కొన్నారు. అక్టోబర్ 21వ తేది నుంచి జిల్లాలో అమర వీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా... జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, వ్యాస రచన పోటీలు, ఉచిత వైద్య శిబిరాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, జగదీష్, దేవానంద్, శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ ఎస్ ఐ జాఫర్, సిబ్బంది మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# 'క్వాలిటీ భారత్'లో మైనా స్వామి వ్యాసం

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** భారత ప్రభుత్వ సంస్థ 'క్వాలిటీ కంట్రోల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రతిష్ఠాత్మక పత్రిక-"క్వాలిటీ భారత్" లో చరిత్రకారుడు మరియు ఆలయ పర్యాటక నిపుణుడు మైనాస్వామి రాసిన"ఆలయపర్యాటకంత ఉపాధి మరియు ఆర్థిక అభివృద్ధి" అనే పరిశోధనాత్మక వ్యాసం ముఖచిత్ర కథనంగా ప్రచురితమైంది. ఆలయ పర్యాటకం, తీర్థయాత్రలు, కుంభమేళా వంటి ధార్మిక పర్యటనలతో ఆయా ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందడమే గాక, లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆ పరిశోధన పత్రంలో పేర్కొన్నట్టు మైనాస్వామి చెప్పారు. గోరంట్ల మాధవరాయ స్వామి గుడిలో శుక్రవారం ఆయన విలేఖరులతోమాట్లాడుతూ.. భారతదేశ పర్యాటకులు ప్రపంచ పర్యాటకుల కంటే ఎక్కువ మొత్తాలను పర్యటనల కోసం ఖర్చు చేస్తున్నట్టు వివిధ నివేదికలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. మన దేశంలో 2023లో 250 కోట్ల మంది స్వదేశీ పర్యాటకులు పర్యటించగా, ఆ సంఖ్య 2025 ఆగస్టు నాటికి 300 కోట్లకు పెరిగిందని మైనా స్వామి వివరించారు. 2022లో 60.4 లక్షల కే పరిమితమైన విదేశీ పర్యాటకుల సంఖ్య కోటి మందికి పెరగడం గొప్ప పరిణామమన్నారు,



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆలయ మరియు మత ధార్మిక పర్యటనలతో ఆయా ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయని తన పరిశోధనాత్మక వ్యాసంలో వివరించినట్టు తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం స్వదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుండడంతో దేశ ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన "టూరిజం పాలసీ 2024-2029" గురించి కూడా ఆ వ్యాసంలో ప్రస్తావించారు. ఆలయ పర్యాటక రంగాన్ని ఎంత బాగా అభివృద్ధి చేస్తే అంతే గొప్పగా ఉపాధి, ఆర్థిక లబ్ధి చేకూరుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని మైనా స్వామి కోరారు.

# రోల్ మోడల్‌గా స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు ఎదగాలి: డీఈవో

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** విపత్తులను ఎదుర్కొనేందుకు, నాయకులుగా ఎదిగేందుకు స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. రాయచోటి పట్టణం డైట్ నందు ఈనెల 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 7 రోజులపాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదిగేందుకు స్కౌట్ శిక్షణ దోహదపడుతుందన్నారు.




అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణలో రాష్ట్రస్థాయి అధికారులు పాల్గొని పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి చేర్చడం, గ్రామాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సమయంలో స్వచ్ఛందంగా సేవలందించడం వంటి విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . ఈత కొట్టడం, వంతెనలు, రోడ్డు నిర్మాణం, పట నైపుణ్యాలు, ప్రభుత్వ, ప్రజల ఆస్తులు కాపాడడం వంటి విషయాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి, ఎల్ ఓ సి లు (లీడర్ ఆఫ్ ది కోర్స్) జయరాం, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, శకుంతల, అబ్జర్వర్ కమల కన్నన్, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్స్ రమణయ్య, హిమాలయన్ వుడ్ బ్యాడ్జ్ ఖాదర్ బాషా, బాలసుందరం, శివప్రసాద్, అమర్నాథ్ బాబు, ట్రైనర్స్ లక్ష్మీకర్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, యువ ఆపదమిత్ర నోడల్ ఆఫీసర్ గురునాథరెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, జిల్లాలోని 160 మంది స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.

# విపత్తు సేవలో చంద్రబాబుపై విష ప్రచారంలో జగన్ : మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

**శాంతిపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** గత వారం,పది రోజులుగా ఆంధ్రప్రదేశ్ను వణికించిన మొంథా తుఫాన్ విలయతాండవం చేస్తున్న సమయంలో ప్రజా సంక్షేమం కోరే ముఖ్యమంత్రి విపత్తు సమయంలో సేవలందిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రతి దానిపై విష ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో ముందస్తు చర్యలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించి తక్షణ సహాయం అందించిన ప్రభుత్వాన్ని ప్రశంసించాల్సింది పోయి విమర్శలకు దిగిన ప్రతిపక్ష నేత జగన్ పై జనం తిరగబడే రోజు వస్తుందని ఆయన తెలిపారు. అర్ధరాత్రి అపరాత్రిఅ ని లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మొంథా తుఫాన్ ద్వారా ప్రాణం నష్టం కలక్కుండా ప్రభుత్వం చర్యలు తీసుకునిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ బెంగళూరు ప్యాలెస్ లో సేదతీరుతో ప్రభుత్వం పై బురద చల్లుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఓవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విపత్తులో విలువిలలాడుతుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ తన ప్యాలెస్ లో కూర్చొని పబ్జి గేమ్ ఆడుకున్న నీరోగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రభుత్వ ఉద్యోగులు అహర్నిశలు శ్రమించి మొంథాతుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో వేకు జామున వరకు పర్యవేక్షిస్తూ ప్రజల బాగోగుల కోసం చర్యలు తీసుకున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. గత 11 రోజులుగా కలెక్టరేట్లో సీఎం మకాం వేసి తుఫాను బాధితులకు చేయాల్సిన సహాయ సహకారాల గురించి మంత్రులను ఎమ్మెల్యేలను అప్రమత్తం చేశారన్నారు. గత ప్రభుత్వంలో విలాసాల వీరుడిగా పేరుగాంచిన జగన్ కి ప్రజాసేవకే అంకితమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి తేడాను ఏపీ ప్రజలు ఈ సందర్భంగా గమనించారన్నారు.

# అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలి

- రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు గళం విప్పాలి
- రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ
- మాజీ సభ్యుడు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** రాయచోటికి ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదని సీఎం చంద్రబాబు నాయుడు గారు 2024 రాయచోటి ఎన్నికల బహిరంగ సభలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోట్టినే కొనసాగించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.తాజాగా మీడియా ప్రచారం మేరకు అన్నమయ్యజిల్లా కేంద్రంగా రాయచోట్టిని కాకుండా రాజంపేటకి మారుస్తురన్న వార్తలు నిజం కాకుండా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు, రాష్ట్ర రవాణా,యువజన క్రిడలు శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయచోటి ప్రాంత రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,మేధావులు ప్రజాప్రతినిధులు గళం విప్పాలని కోరారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణయం తీసుకోవద్దని డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వంలో సహకార సంఘాల బలోపేతం

- సహకార సంఘాలలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సహకార సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేస్తుందని రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని గోరంట్ల సహకార సంఘం చైర్మన్ చందమూరి గోపాల్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా శుక్రవారం గోరంట్ల పట్టణంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 280 బస్తాల యూరియా 12. 60 టన్నులు సిద్ధంగా ఉందని ఒక బస్తా ధర రూ 280 రూపాయల ప్రకారం ఒక్కో రైతుకు రెండు బస్తాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భూమి ఉన్న రైతు అడంగల్ తో పాటు ఆధార్ కార్డును తీసుకురావాలని సహకార సంఘం సీఈవో జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. రైతులు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, పాల సముద్రం సహకార సంఘం చైర్మన్ బెల్లాల చెరువు చంద్ర, గౌని వారి పల్లి రవిమోహన్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, సహకార సంఘం డైరెక్టర్లు నబీ రసూల్,గంగాధర్,తో పాటు మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి,గిరిధర్ గౌడ్, వార్డు సభ్యులు నాగరాజు,గంగాధర్, బిజెపి శంకర్,రామచంద్ర రెడ్డి,జగదీష్ నాయక్, ప్రభాకర్, కొండా రెడ్డి, చాంద్ భాషా, ఋషబ దేవుడు, ఉస్మాన్ ఖాన్,బొబ్బిలి రామమోహన్,వాల్మీకి సోమశేఖర్ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మకి కృతజ్ఞతలు తెలిపిన గోరంట్ల రెడ్డి సంఘం నాయకులు



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 31:** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ . సవితమ్మను శుక్రవారం పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోరంట్ల రెడ్డి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, గోరంట్ల పట్టణ కేంద్రంలో రెడ్డి కుల బాంధవుడు యోగివేమన విగ్రహ ఏర్పాటుకుకు స్థలం కావాలని అడిగిన వెంటనే మండల తహసిల్దార్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని తహశీల్దార్ మారుతికి ఆదేశాలు ఇచ్చారు , మంత్రి ఆదేశాల మేరకు తహసీల్దార్ మారుతి వేమన విగ్రహం ఏర్పాటు కు అన్ని అనుమతులు ఇచ్చారు, దీంతో గోరంట్ల రెడ్డి సంఘం నాయకులు మంత్రి సవితమ్మ ను కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువా తో సన్మానించి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు అశ్వర్థ రెడ్డి, కక్కల రఘునాథ్ రెడ్డి ,గట్టు చంద్రశేఖర్ రెడ్డి, హరి నాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వేమా రెడ్డి, రాజారెడ్డి,వెంకట రెడ్డి,కసిరెడ్డి పల్లి రాజారెడ్డి, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854